ఆంధ్రభూమి దినపత్రిక ఉగాది కథల పోటీలో ఎంపికైన రచన

# నేటి కోడలు

-యం.చంద్రశేఖర్

హిమవంత్ అన్న మాటలకి అక్కడున్న వారంతా అతడ్నో పిచ్చివాడిలా చూసారు, ఒక్క మాధవి తప్ప. మాధవి మాత్రం హిమవంత్‌ని అభినందిస్తున్నట్లు చూసింది. రెండు నిముషాలు ఆ గదిలో సూది పడితే వినిపించేటంతటి నిశ్శబ్దం రాజ్యమేలింది. మాధవి తల్లితండ్రి, ఆమె తరపు అక్కడున్న బంధువులు కూడా అనుమానంగా హిమవంత్‌ని నఖశిఖ పర్యంతం పరీక్షగా చూడసాగారు. వారి మనసుల్లో అనుమానపు బీజాలు మొలకెత్తి క్షణాల్లో అవి రాకెట్ వేగంతో ప్రయాణించి కళ్లల్లో నుంచి చూపులనే రేఖల ద్వారా బహిర్గతమై తిరిగి సర్దుకున్నాయి.

హిమవంత్ తండ్రి పరంధామయ్య మాత్రం వారందరి ముందు కొడుకును ఏమీ అనలేక, అని తన చిన్నతనాన్ని బయట పెట్టుకోనూలేక లోలోపలే మధన పడి మండిపడుతూ కొడుకుని కప్పని మింగే పాములా చూస్తున్నాడు.

"మరి మీరేమంటారు?'' అందరికంటే ముందు తేరుకున్న మాధవి తండ్రి రంగనాథం పరంధామయ్యవైపు సాభిప్రాయంగా చూస్తూ అడిగాడు.

కొడుకిచ్చిన చిన్న షాక్ ట్రీట్‌మెంట్ నుండి అప్పుడే మెల్లగా కోలుకుంటున్న పరంధామయ్య రాని నవ్వును బలవంతాన ముఖం మీదకి తెచ్చుకుంటూ "అబ్బాయి ఏదో ఆదర్శాలు వల్లించాడని మీరూ దాన్ని పట్టుకుని నన్నడిగితే నేనేం సమాధానం చెప్పగలను? మీకు తెలియందేముంది? పోనీ అబ్బాయి మాట మీదే కట్నం వద్దనుకున్నా మిగతా లాంఛనాలు తప్పవుకదా? ఎంత లేదన్నా పెళ్లి ఖర్చు లక్షపైనే అవుతుందా? అదీగాక మా అబ్బాయి ఎలాగూ కట్నం వద్దంటున్నాడు కాబట్టి కనీసం ఆడబిడ్డ కట్నం, మిగతా లాంఛనాల కింద మరో రెండు లక్షలిస్తే ఒక్కగానొక్క వాడి చెల్లెలు కూడా సంతోషిస్తుందికదా. వాడు కట్నం ఆశించకపోయినా అన్నయ్య పెళ్లికి తనకేదో ఒొరుగుతుందని ఆశించిన వాడి చెల్లెల్ని నిరుత్సాహపర్చడం వాడికి మాత్రం ఇష్టముంటుందా? చెప్పండి! అలా నిరుత్సాహపర్చడం వాడికి భావ్యం కాదు కూడా.''

తండ్రి మాటల్ని హిమవంత్ బాహాటంగా ఖండించలేకపోయాడు. ఎందుకంటే తనకి ఇంట్లో అమ్మా చెల్లెలు ఇద్దరూ ఫుల్ సపోర్టు ఇస్తారు ఏ విషయంలోనైనా. వాళ్లకి కూడా కట్నం తీసుకోవడం ఇష్టంలేదు. అందుకే తను అంత ఓపెన్‌గా అందరి ముందు కట్నం వద్దని చెప్పగలిగాడు. అలాగని వారికిచ్చే లాంఛనాలు కూడా వద్దంటే వారేమైనా ఫీల్ అవుతారేమోనని మౌనం వహించాడు. పరంధామయ్య మాత్రం హిమవంత్ మౌనాన్ని మరోలా అర్థం చేసుకుని అదే అంగీకారసూచకంగా భావించి ఇదే అదననుకుని యుద్ధంలో నిరాయుధుడైన సైనికుడిపై శత్రు సైనికుడు ఆయుధంతో దాడి చేసినట్లు విజృంభించాడు.

"మీ అమ్మాయికెలాగూ మీరు బంగారు పెట్టుకుంటారనుకోండి. అది మన సాంప్రదాయం కూడా. మనం ఎన్ని వదులుకున్నా సాంప్రదాయాల్ని మాత్రం వదులుకోలేం కదండీ. కట్నం ఎలాగూ వద్దంటున్నాం కాబట్టి ఓ ఇరవై తులాల బంగారం పెడితే మాకూ నలుగురిలో చెప్పుకోవడానికి బావుంటుంది. అది ఎలాగూ మీ అమ్మాయికే ఉంటుందికదా?''

కొన్ని క్షణాలు వూపిరి పీల్చుకోడానికన్నట్లు ఆగారు. ఆ కొద్ది క్షణాల్లో అందరి ముఖాలు ఒకసారి పరిశీలించాడు తన మాటలు వింటున్నారో లేదోనని. అందరూ తనవైపు చూస్తూ శ్రద్ధగా వింటున్నారని నిశ్చయించుకున్నాక తిరిగి మొదలుపెట్టాడు పరంధామయ్య.

"అబ్బాయి మొన్న ఏదో పేపర్లో చూసి కొత్త మోడల్ ఫియట్ పాలియోస్టైల్ కారు రిలీజ్ చేస్తున్నారని తెలిసి వెంటనే బుక్ చేసాడు. ఎంతోకాదులెండి. ఓ నాలుగు లక్షలనుకుంటాను. ఏదో వాడు సరదా పడుతున్నాడు. అయినా నా పిచ్చిగానీ అల్లుడి సరదాని మీరు మాత్రం కాదంటారా? అదీ కట్నం వద్దన్న అల్లుడికి ఆ మాత్రం ఇవ్వలేరా?'' అంటూ ప్రశ్నార్థకంగా రంగనాథం వైపు చూసాడు.

ఆ. మాటలకి రవి తండ్రివైపు కోపంగా చూసాడు. తను పేపర్లో అడ్వర్టయిజ్‌మెంట్ చూసి కొత్త మోడల్ కారు కొందామని బుక్ చేసిన మాట నిజమేకానీ ఆఫీసులో కారు లోను తీసుకుని కొందామనుకున్నాడేగానీ ఇలా ఆడపిల్ల వారి దగ్గర నుండి డబ్బులులాగి కొందామని ఏనాడూ అనుకోలేదు. ఛ..ఛ...నాన్నేంటీ ఇలా మాట్లాడతాడు.

"క్షమించండి. ఒక్క అయిదు నిముషాలు'' అంటూ లేచి లోపలకు వెళుతూ భార్య శకుంతలని కూడా రమ్మని పిలిచాడు.

"ఏం చెప్పమంటావు వాళ్లకి?'' భార్యనడిగాడు రంగనాథం.

"ఇంకా ఆలోచన ఎందుకండీ లక్షణంగా ఒప్పేసుకోక. అబ్బాయి బాగున్నాడు. అమ్మాయికి సరైన ఈడుజోడు. దానికితోడు బుద్ధిమంతుడిలా కనిపిస్తున్నాడు. అందుకే అంత ధైర్యంగా అందరి ముందు కట్నం వద్దంటున్నాడు. ఇక లాంఛనాల విషయంలో వాళ్లు ఎక్కువగా అడిగారనే కదా మీ బాధ. ఎలాగూ కట్నం వద్దంటున్నారు కాబట్టి మనం ఇద్దామనుకున్న కట్నం డబ్బులు లాంఛనాలకి సరిపెడితే సరిపోతుంది. వాళ్లకీ తృప్తిగా వుంటుంది. ఏమైనా ఈ సంబంధం నాకు బాగా నచ్చిందండీ. ఇక అమ్మాయినడిగి...''


శకుంతల మాట పూర్తి చేసేలోపలే మాధవి లోపలికొచ్చింది.

"ఏమ్మా అబ్బాయి నీకు నచ్చాడా?" కూతుర్ని అడిగాడు రంగనాథం.

"నాన్నా! మీరేమీ అనుకోకపోతే హిమవంత్‌తో ఒకసారి పర్సనల్‌గా మాట్లాడిన తరువాత నాకు నచ్చాడో లేదో చెబుతాను"

"నీ ఇష్టం. ఇప్పుడే వాళ్లనడిగి అబ్బాయిని లోపలకు పంపిస్తాను" అంటూ రంగనాథం, శకుంతల బయటకి వెళ్లిపోయారు.

కొద్ది క్షణాల తరువాత హిమవంత్ లోపలకు వచ్చాడు.



"హలో! పలకరింపుగా నవ్వుతూ విష్ చేసింది.

"హాయ్!" తనూ నవ్వుతూ సమాధానమిచ్చాడు హిమవంత్.

"కూర్చోండి"


"థాంక్యూ"

"ఈ పెళ్లిచూపులేంటి ఈ రోజుల్లో..." ఇద్దరూ కూర్చున్న తరువాత మాధవి రవిని చూస్తూ అడిగింది.

"అదే నేనూ అనుకుంటున్నాను. కానీ ఏం చేయమంటారు? ఆఫీసు అడ్రస్ ఇవ్వమన్నాను వెళ్లి ఆఫీసులో కలసి మాట్లాడతానంటే మీ ఆఫీసు అడ్రసయితే ఇచ్చారుకానీ మా నాన్న ఆఫీసులో కలవదన్నారు. అందుకే మీ ఆఫీసుకు రాలేదు కలవడానికి.

"అంటే గుడ్‌బాయ్ అన్నమాట"


"థాంక్స్ ఫర్ ది కాంప్లిమెంట్"



## తండ్రీ కొడుకుల సాహసం

జర్మనీలోని మ్యూనిచ్‌లో వసంతోత్సవ సందర్భంలో చర్చికి ఎదురుగా 40 మీటర్ల ఎత్తున హైవైర్ ఆర్టిస్టులు తండ్రి జోహన్ ట్రేబర్ (మోటారు సైకిల్‌మీద), కొడుకు జూనియర్ ట్రేబర్ విన్యాసాలు చేస్తున్నారు. క్రితం సంవత్సరం ప్రమాదంలో గాయపడ్డ జూనియర్ మళ్లీ ఈ సంవత్సరం ఇలాంటి సాహసోపేతమైన ఫీట్స్‌లో పాల్గొనడం విశేషం.

-తటవర్తి




"ఈ కాలంలో కూడా అబ్బాయిలు తల్లిదండ్రుల మాట వింటున్నారన్న మాట"

"ఎస్! కొన్ని విషయాల్లో తప్పదుకదా. జనరేషన్ గ్యాప్ మూలాన మన ఆలోచనా విధానాల్ని పేరెంట్స్ అడ్జస్ట్ చేసుకోలేకపోతున్నా కొన్ని కొన్ని విషయాలలో మనం అడ్జస్ట్ అవక తప్పదుకదా. ఎంత కాదనుకున్నా మనల్ని కని పెంచినవారుకదా"

"ఎస్! గౌరవం ఇవ్వాల్సిందే. అంతేకాదు, ఈ పెద్దవారిని కష్టపెట్టకుండా చూసుకోవాల్సిన బాధ్యతకూడా మన మీద వుంది కదూ"

"ఎస్ యూ ఆర్ రైట్" మెచ్చుకోలుగా చూసాడు హిమవంత్.

"నేనన్నీ రైటే మాట్లాడతాను. మీరే తప్పుగా మాట్లాడుతున్నారు."

"నేనా? నేనేం తప్పుగా మాట్లాడాను" ఆశ్చర్యపోతూ అడిగాడు హిమవంత్.

"మీ నాన్నగారు అలా లాంఛనాల మీద లాంఛనాలు అంటూ రైజ్ అయిపోతుంటే మీరు కలగజేసుకుని స్టాప్ చేయకపోవడం మీ తప్పేకదా"

"ఓ అదా! ఏం చేయమంటారు? అప్పటికి కట్నం వద్దని డైరెక్టుగా చెప్పానుకానీ లాంఛనాలు కూడా నేను వద్దంటే తనని ఇన్‌సల్ట్ చేసినట్లు ఫీలవుతారేమోనని..." నీళ్లు నమిలాడు.

"అయితే మీకు అది కూడా ఇష్టంలేదా?"

"నాకైతే మీ దగ్గర నుండి ఏమీ తీసుకోవడం ఇష్టంలేదు"

"మనస్ఫూర్తిగా అంటున్నారా?" నవ్వుతూ అడిగింది మాధవి.

"యా..."

"ఓకే అయితే నేను అంకుల్‌తో డైరెక్టుగా మాట్లాడతాను. మీకేం అభ్యంతరం లేదుగా"

"నో నాటెటాల్."

ఇద్దరూ బయటకు వచ్చారు.

"అంకుల్! మీరేమీ అనుకోకపోతే మీతో నాలుగు విషయాలు మాట్లాడవచ్చా?"

"అలాగే మాట్లాడమ్మా." వద్దంటే అక్కడ అందరిలో తను లోకువైపోతాడని సరేనన్నాడు పరంధామయ్య.

"అంకుల్! హిమవంత్ డౌరీ వద్దన్నారు ఓకే. కానీ మీరు లాంఛనాలని చాలా ఎక్కువ అడుగుతున్నారు. అది అవసరమా?"

మాధవి అందరి ముందు అంత డైరెక్టుగా అడుగుతుందని ఎక్స్‌పెక్ట్ చేయని పరంధామయ్య విస్తుపోయాడు. మాటల కోసం తడుముకున్నాడు కొద్ది క్షణాలు.

"అవసరమా అంటే అది మన సాంప్రదాయం కదమ్మా. ఏది వదులుకున్నా మన సాంప్రదాయాలని వదులుకోలేం కదమ్మా. లాంఛనాలు కూడా అంతేకదమ్మా."

"అంకుల్! ఇప్పుడు సాంప్రదాయాల్ని ఎవరు ఫాలో అవుతున్నారు చెప్పండి. సరే అంకుల్! ఇప్పుడు ఒక విషయం చెప్పండి. మీ అమ్మాయి ఉద్యోగం చేస్తోందా?"

"ఆ... చేస్తోంది."

దానికి దీనికి లింక్ ఏమిటో అక్కడున్నవారికి అర్థం కాలేదు.

"ఎక్కడ?"

"సాఫ్ట్‌వేర్ కంపెనీలో"

"అంటే కాల్ సెంటరా?"

"అవునమ్మా"

"అంటే నైట్ షిఫ్ట్ కూడా వుంటుందికదా"

"వుంటుంది. క్యాబ్ వచ్చి తీసుకువెళుతుంది."

"ఇప్పుడు చెప్పండి. ఆడపిల్ల ఉద్యోగం చేయడం మన సాంప్రదాయమా? సరే ఇప్పటి పరిస్థితులనుబట్టి అందరూ చేస్తున్నారనుకుందాం. నైట్‌షిఫ్ట్‌లలో కూడా ఆడపిల్లలు ఉద్యోగాలు చేస్తున్న రోజులివి. మరి మన సాంప్రదాయం ప్రకారం చీకటి పడితే ఆడపిల్లలని ఇంటి గుమ్మం దాటి బయటకు పంపించే వారు కాదుకదా?''

"ఇక్కడ మన సాంప్రదాయం గుర్తుకు రాలేదా?'' అని చురక అంటించి నట్లయింది పరంధామయ్యకి.

"అంకుల్! బంగారం అడిగారు. బాగానే వుంది. ఒకప్పుడు అది మన సాంప్రదాయం. కానీ ఇప్పుడు ఈ కాలం పిల్లలు బంగారు నగలు వేసుకుని తిరుగుతున్నారా? బంగారు గాజులేసుకుంటున్నారా? వడ్డాణం పెట్టుకుంటున్నారా? ఒక్క ఉంగరం మాత్రం పెట్టుకుంటున్నారు. అదీ కొంతమంది. పెళ్లయినవారైతే మంగళ సూత్రానికి గోల్డ్ చైన్ వేసుకుంటున్నారు. అవి తప్ప ఎవరైనా గోల్డ్ ఉపయోగిస్తున్నారా? నేనయితే వేసుకోను. అంతెందుకు...మీ అమ్మాయి లావణ్యది దాదాపుగా నా వయసే కదా. తన చేతులకి బంగారు గాజులుగానీ, మెడలో నెక్లెస్‌గానీ కనీసం వేలికి ఉంగరంకూడా లేదే. అటువంటప్పుడు మరి ఈ ఇరవై తులాల బంగారం ఎందుకు అంకుల్!''

"అది ఎందుకంటే ముందు ముందు మీ భార్యాభర్తలకి ఎప్పుడైనా డబ్బు ఇబ్బంది ఎదురైనప్పుడు ఎవరినీ అడగకుండా బంగారం ఆదుకుంటుందని?''

"అది ఒకప్పుడు అంకుల్. అప్పుడు అమ్మాయిలు ఉద్యోగాలు చేసేవారు కాదు. కష్టకాలంలో ఆదుకుంటుందని స్త్రీ ఆభరణాలని ఇచ్చేవారు. ఇప్పుడు స్త్రీ ఆభరణం బంగారం. మా నాన్న ఎంతో కష్టపడి మమ్మల్ని చదివించి ప్రయోజకుల్ని చేసారు. ఇప్పుడు నా కాళ్లమీద నేను నిలబడ్డాను. ఇంకా మా నాన్నని పెళ్లి పేరుతో వేధించడం మంచిదా? పెళ్లి పేరుతో రిటైరైనప్పుడు వచ్చిన డబ్బంతా ఇద్దరి కూతుళ్లకి పెట్టి అప్పులు చేస్తే కొడుకుల్లేని వాళ్లను తరువాత ఎవరు ఆదుకుంటారు చెప్పండి? రేపు మా పెళ్లిళ్లయిన తరువాత నేనుగానీ నా చెల్లెలుగానీ జీతాలు తీసుకొచ్చి మా నాన్నకివ్వంకదా. మీరూ మీ పిల్లల్ని కష్టపడి చదివించి ప్రయోజకుల్ని చేసారు. ఒక్కటే తేడా ఏమిటంటే మీకు కొడుకున్నాడు, వాడు చూస్తాడులే అనే కదా మీ ధైర్యం. ఒకే ఒప్పుకుంటాను.

రేపు కోడలు వస్తుంది. మంచిదైతే ఫర్వాలేదు. లేకపోతే మీ గతేంటి? మీరు నా మాటల్ని తప్పుగా అర్థం చేసుకోకండి. నా మాటల్లో నిజముందా లేదా చెప్పండి? మీరు పెళ్లికి ముందు లాంఛనాలు అంటూ ఆడపిల్ల తల్లి దండ్రులవద్ద ఎంత లాగాలో అంత లాగాలి అన్నట్లు ప్రవర్తిస్తే ఆ ప్రవర్తన రేపు పెళ్లయిన తరువాత మీ ఇంటికి వచ్చే కోడలు మర్చిపోగలుగుతుందా? దాని పర్యవసానమే ఇప్పుడు కళకళలాడుతున్న ఓల్డేజీ హోంలు. అందరూ అలా ఉంటారని నేను అనను. మంచి అత్తమామలని, తల్లిదండ్రులని తమ స్వార్థం కోసం వేధించుకునే కొడుకులు, కోడళ్లు ఉన్నారు.


అంకుల్! ఇక కారు విషయానికి వద్దాం. మీరైతే కారు నడపరుకదా. ఇక నడిపించేది, మిమ్మల్ని ఎక్కించి తీసుకెళ్లేది మేమేకదా. ఇద్దరం ఉద్యోగాలు చేస్తున్నాం. ఏ వొక్కరూ ఆఫీస్ లోన్ తీసుకున్నా కారు కొనుక్కోగలం. అది కూడా మా నాన్నే ఎందుకు ఇప్పించాలి? మీరు రిటైర్ అయిపోయారుకదా. అదే పరిస్థితి మా నాన్నగారిది కూడా. అటువంటప్పుడు మీరు సానుభూతితో అర్థం చేసుకుంటారనుకుంటాను. రేపు నేనే మీ కోడలిగా వస్తే పెళ్లయిన మరుసటి నెల నుంచి నా జీతం కూడా మీ ఇంటికే. ఐయామ్ సారీ... మన ఇంటికే ఖర్చు పెడతాను. అంతేకానీ మా నాన్నకి తెచ్చి ఇవ్వనుకదా. అటువంటప్పుడు పెళ్లి చేసుకుని వెళ్లేటప్పుడు కూడా మా నాన్నని అప్పుల్లో ముంచి బాధ పెట్టడం ఎందుకు?

ఒక విధంగా చూస్తే మీరు అడిగినదాంట్లో తప్పేమీలేదు. ఎందుకంటే రేపు లావణ్య పెళ్లి చేయాలంటే మీ అల్లుడికి కూడా ఇవన్నీ పెట్టాలికదా. అదే కదా మీ బాధ. రేపు పెళ్లయిన తరువాత నేనూ మీ ఇంట్లో మనిషినని ఎందుకనుకోరు? నాకూ ఆ బాధ్యత వుంటుందికదా. తప్పకుండా తీసుకుంటాను కూడా. నమ్మకం ఉండాలి. కోడల్ని మీరు నమ్మాలి. మంచి మనసున్న కోడలు రావాలని కోరుకోవాలేగానీ ఈ లాంఛనాలు, సాంప్రదాయాలు అంటూ వచ్చే కోడల్ని బాధపెట్టడం భావ్యమా అంకుల్. ఒకవేళ కోడలు మంచిదైనా ఇవన్నీ ఆమెని కావాలని మార్చేలా చేస్తాయేమో ఆలోచించండి. మీరు మా తండ్రిలాంటివారు. మిమ్మల్ని గౌరవించడం, మర్యాదగా చూడం నా కర్తవ్యం. రేపు మీ ఇంటికి వచ్చిన తరువాత కూడా. మీరు పెద్దవారు. ఆలోచించే శక్తి ఉన్నవారు. అంతకుమించి అనుభవజ్ఞులు. ఈతరం వారిని సహృదయంతో అర్థం చేసుకుంటారని ఆశిస్తున్నాను. నేనే



## నిర్మాతగా మోనిక!

పంజాబ్‌లో విశ్రాంతి తీసుకుంటున్న మోనిక త్వరలోనే తన సొంత కథతోనే సినిమా తీయాలని భావిస్తోందిట. అయితే అబూసలేంగా నటించడానికి ముందుకొచ్చే హీరోయే దొరకడం లేదట. సల్మాన్ ఖాన్‌ని కూడా ట్రయ్ చేసిందిట. కానీ అతను నో చెప్పేసాట్ట. హీరో దొరగ్గానే మోనిక తన జీవిత గాథని సినిమాగా రూపొందిస్తుదట. చూద్దాం మోనిక ప్రయత్నం ఎంతవరకు ఫలిస్తుందో.



మైనా తప్పుగా మాట్లాడి వుంటే క్షమించండి. ఇక నిర్ణయం మీమీదే ఆధార పడి వుంది'' అని నమస్కారం చేసి లోపలకు వెళ్లిపోయింది మాధవి.

ఆమె వెనుకాలే రంగనాథం, శకుంతల వెళ్లారు లోపలికి.

"ఏంటమ్మా అలా మాట్లాడావు?'' ఇద్దరూ ఒకేసారి అన్నారు.

"మంచి సంబంధం, ఇప్పుడు వాళ్లు ఒప్పుకుంటారా?''

"నాన్నా! వాళ్లొప్పుకుంటారో లేదో తరువాత సంగతికానీ ముందు మీరే బాధపడిపోతున్నారు అలా మాట్లాడినందుకు. అయినా నేనేం తప్పుగా మాట్లాడలేదే. వున్న నిజాలు చెప్పాను. అయినా వారు వొప్పుకున్నా బాధ లేదు, వొప్పుకోకపోయినా బాధలేదు. ఎందుకంటారా వొప్పుకుంటే వారు నన్ను అర్థం చేసుకుని వారి కోడలిగా స్వీకరించారని సంతోషిస్తాను. అప్పుడు వారికి నామీద గౌరవం నాకు వారిమీద గౌరవం ఇంకా పెరుగు తుంది. ఆ ఇల్లు అప్పుడు నాకు స్వర్గమే కదా. లేదా వొప్పుకోలేదనుకోండి అదీ నాకు సంతోషమే. ఎందుకంటారా నన్ను నన్నుగా గౌరవించని, నన్ను అర్థం చేసుకోని వారితో ఒకే ఇంట్లో గడపడం నాకూ నరకమేకదా. అటువం టిది తప్పినందుకు నేను సంతోషించాలికదా. అందుకే వారి నిర్ణయం ఏదైనా నాకు సంతోషమే'' నవ్వుతూ చెప్పింది మాధవి.

"ఏది ఏమైనా నీవు చాలా పెద్దదానివైపోయావే. ఇంకా ఈరోజువరకూ చిన్నపిల్లవే అనుకున్నాను'' చిన్నగా మొట్టింది శకుంతల.

"మీకెప్పుడూ నేను చిన్నపిల్లనేకదమ్మా''

బయటకి వచ్చేటప్పటికి పరంధామయ్యగారు మాత్రం కనిపించలేదు. మిగతా అందరూ అక్కడే ఉన్నారు హిమవంత్‌తోసహా.

"డాడీ ఇప్పుడే వస్తానని వెళ్లారండి. మమ్మల్ని కొంచెంసేపు ఇక్కడే కూర్చోమన్నారు. మీకేం అభ్యంతరంలేదుగా'' అన్నాడు హిమవంత్.

"భలేవారే. ఈలోపల కాఫీలు తాగుదురుగానీ'' అంటూ కాఫీ పెట్టడానికి శకుంతల లోపలకు వెళ్లింది. తల్లితోపాటే మాధవి కూడా లోపలకు వెళ్లింది.

ఒక్క మాధవికి తప్ప అందరికీ టెన్షన్‌గా ఉంది. అందరి మదిలో ప్రశ్న ఒక్కటే పరంధామయ్యగారు హఠాత్తుగా ఎక్కడికెళ్లినట్లు? హిమవంత్ తను కూడా వస్తానంటే వద్దన్నారు. ఇంతకీ సంబంధం వొప్పుకున్నట్టా లేనట్టా? అదే పరంధామయ్య భార్య అడిగితే వచ్చి చెబుతానన్నాడు. ఇంతకీ ఎక్క డికి వెళ్లినట్లు? అదే అర్థం కావడంలేదు అక్కడున్నవారికి.

అదే వీధిలో పరంధామయ్యతో కలసి పనిచేసిన స్నేహితుడి ఇంటికి వెళ్లాడా? అయినా స్నేహితుని ఇంటికి ఎందుకు వెళతాడు? సంప్రదించడా నికా? నిర్ణయం తీసుకునేది కుటుంబ సభ్యులు. అటువంటిది భార్యనిగానీ హిమవంత్‌నిగానీ సంప్రదించాలి అంతేగానీ స్నేహితుని ఇంటికి ఎందుకు వెళతాడు.

మరయితే ఎక్కడికి వెళ్లినట్లు? ఎవ్వరికీ ఏమీ అర్థం కాలేదు. చేసేదేమీ లేక కాఫీ తాగుతూ ఒకరి ముఖాలు ఒకరు చూసుకున్నారు నిశ్శబ్దంగా. సూది పడితే వినిపించేటంతటి నిశ్శబ్దం అలుముకుంది ఆ గదిలో.

పదిహేను నిముషాల తరువాత గుమ్మంలో అడుగుపెట్టారు పరంధా మయ్య చేతిలో ప్లాస్టిక్ బ్యాగుతో. లోపలకు అడుగుపెట్టి ఒకసారి చుట్టూ చూసాడు. అందరూ అతనివైపే చూస్తున్నారు ఏం చెబుతాడా అని.

"ఏంటి... అందరూ సీరియస్‌గా నన్ను తినేసేలా చూస్తున్నారు? నేనేం మనిషిని కానా? నాకూ ప్రేమాభిమానాలు ఉండవా? అయినా లాంఛనాలు అడిగానుగానీ లంచాలు అడగలేదుకదా. మరెందుకలా చూస్తున్నారు నన్ను ఏదో తప్పుచేసినవాడిలా? అయినా నాకు కాబోయే కోడలు నాకు బుద్ధి చెప్పింది కదా'' అంటూ మాధవిని దగ్గరకు రమ్మన్నట్లు పిలిచారు పరంధామయ్య.

"అమ్మా! చిన్నదానివైనా ఈతరం ప్రతినిధిలా ఉన్నావు. నీవు మా ఇంటి కోడలిగా వస్తే నాకే చీకూచింతా ఉండదు. హాయిగా మా శేషజీవితం మిమ్మల్ని చూసుకుంటూ గడిపేస్తాం నేనూ మీ అత్తయ్య. నీవు మాట్లాడిన మాటలన్నీ అక్షర సత్యాలు. అలా నీలా నిలదీస్తే అందరూ ఏమంటారో తెలుసా? పొగరుబోతు, అహంభావి అని ఇంకా ఏదేదో అంటారు. కానీ నేనే మంటానో తెలుసా అసలైన అబల కాదు సబల అంటాను. నీవు మా ఇంటి కోడలిగా వస్తే అదే కోటిరూపాయాలనుకుంటాను. అటువంటప్పుడు ఆ కోటి రూపాయల ముందు ఈ లాంఛనాలు ఎంతమ్మా? అందుకే నిన్ను మనసారా నా కోడిలిగా ఆహ్వానిస్తున్నాను'' అంటూ బ్యాగ్‌లో నుండి స్వీట్ ప్యాకెట్ తీసి మాధవికిచ్చారు అందరికీ ఇవ్వమని.

మండుటెండలో మంచు కురిసినట్లు ఫీలయ్యారు అక్కడున్నవారంతా స్వీట్ తింటూ.

★



## అనుష్క ఆశ

ఇప్పటిదాకా గ్లామరస్ హీరోయిన్‌గానే ఎక్కువ గుర్తింపు కలిగిన అనుష్కకి నటిగా కూడా పేరు తెస్తుందని భావిస్తున్న చిత్రం 'అరుంధతి'. కోడి రామకృష్ణ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో అనుష్క ద్విపాత్రాభినయం కూడా చేస్తోంది. ఆలోచింపచేసే కథతో రూపొందుతున్న ఈ సినిమాపై అనుష్కకి ఆశలుండడం సహజమే. మరి 'అరుంధతి' ఎంతవరకూ అనుష్క కెరీర్‌ని మలుపు తిప్పుతుందో!

